క్లుప్తంగా

15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి

అడవిదేవులపల్లి : 2025-26 సంవత్సరం వ్యవసాయ యాంత్రీకరణకు అర్హులైన రైతలందరూ ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి సరిత ఒక ప్రకటనలో కోరారు. ట్రాక్టర్లకు సంబంధించిన పనిముట్లుకు 50శాతం సబ్సిడీపై ఎస్సీ, ఎస్టీ, మహిళ రైతులకు 40శాతం సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకునేటప్పుడు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ట్రాక్టర్ ఆర్‌సీ జీరాక్స్‌లను విస్తరణ అధికారులకు అందించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని గొరికుండ తండాలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలన్నారు.

బస్సు పునరుద్ధరించాలని డిపో ఏటీఎంకు వినతి

మిర్యాలగూడ టౌన్ : అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామానికి ఆర్టీసీ బస్సు పునరుద్ధరించాలని కోరుతూ బుధవారం మొలకచర్ల గ్రామస్తులు డిపో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్(ఏటీఎం) భారతీబాయికి వినతిపత్రం అందజేశారు. గతంలో ఈ గ్రామానికి మూడు ట్రిప్పులు నడిచేదని, కరోనా సమయం నుంచి ఆర్టీసీ బస్సులు రావడం లేదని, దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రీనివాస్, ముని, భరత్‌కుమార్, రమేష్, జగన్ తదితరులున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

డిండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల(బాలికలు)లో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ.బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సైబర్ నేరాల ప్రమాదాలు, వాటి పరిణామాలు, నివారణ చర్యలపై విద్యార్థినులకు ఎస్ఐ వివరించారు. సైబర్ స్పేస్ వినియోగంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శిరీష్, పోలీసు సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

హాలియా : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రకమిటీ సభ్యుడు వేముకొండ పుల్లయ్య అన్నారు. ఆ సంఘం అనుముల మండల అధ్యక్షుడు కాట్నం యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బొడ్డు లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు కాసాని సత్తయ్య గౌడ్, వడ్డగోని వెంకన్న గౌడ్, వడ్డగోని యాదయ్య గౌడ్, తదితరులు ఉన్నారు.

పట్టా భూముల్లో కందకాలు తవ్వొద్దు

పెద్దఅడిశర్లపల్లి : పట్టా భూముల్లో ఫారెస్టు అధికారులు కందకాలు తవ్వొద్దని వెంటనే నిలిపివేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ కోరారు. బుధవారం గుడిపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కందకాల తవ్వకాలు ఆపాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కావళి కృష్ణయ్య, రైతులు తదితరులున్నారు.

టై, బెల్టులు అందజేత

కొండమల్లేపల్లి : మండలంలోని చిన్నఅడిశర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో దాత ఇంద్రకంటి వినయ్ కుమార్‌రెడ్డి ఆర్థిక సహకారంతో 50మంది విద్యార్థులకు టై, బెల్టులు విరాళంగా అందజేశారు. అలాగే పోతురాజు వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో పాఠశాలకు బీరువాను అందజేశారు. మరొక దాత ముధావత్ శంకర్ ఆర్థిక సహకారంతో పాఠశాలకు ప్లాస్టిక్ కుర్చీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత పిల్లి మల్లేష్, ఎంఈఓ రమావత్ నాగేశ్వర్‌రావు, హెచ్ఎం కోటయ్య, నీల స్వరాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు రవికుమార్, తులసి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన అవసరం

చింతపల్లి : వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు, భద్రతపై అవగాహన అవసరమని ఎస్ఐ ముత్యాల రామూర్తి అన్నారు. ఎస్పీ సూచనల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని మాల్ వీటీ నగర్ సిరి ఫంక్షన్ హాల్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా నేర నియంత్రణసిబ్బంది. పోలీస్ జాగృతి కళాబృందం, వైద్యసిబ్బంది వాహనదారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళి



మిర్యాలగూడ : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు



మిర్యాలగూడ : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పట్టణంలోని రెడ్డికాలనీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజులు జయశంకర్ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని నేతాజీ హైస్కూల్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. షైనింగ్ స్టార్ విస్డమ్ స్కూల్‌లో జయశంక ర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కాంతి, డైరెక్టర్ వినోద్‌లు జయశంక ర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత, తొలి,మలితరం తెలంగాణ ఉద్యమకారుడు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల ప్రధానాచార్యులు మలిగిరెడ్డి భీమార్జున్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే విశ్వకర్మ కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే బీసీ భవన్‌లో తెలంగాణ విద్యా వికాస వేదిక, బీసీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్, ప్రజాయుద్ధ నౌక గద్దర్‌చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారరు.



మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో..



మిర్యాలగూడ టౌన్ : బీసీ భవన్‌లో నివాళులర్పిస్తున్న బీసీ నేతలు

హాలియా : అనుముల మండలంలోని నాయుడు పాలెం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ యాదయ్య, అధ్యాపకులు డాక్టర్ ఆసన్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

దేవరకొండ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ డానియల్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, సోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

దిండి : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

పెద్దవూర : ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని



హాలియా : డిగ్రీ కళాశాలలో..

బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, తహసీల్దార్ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నిడమనూరు : తెలంగాణ ఉద్యమకారుడు, విద్యావేత్త అచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, నాయకులు నివాళులర్పించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మండంలోని శ్రీరాంపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఆ పాఠశాల హెచ్ఎం ఫరీద్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో..



పెద్దవూర : తహసీల్దార్ కార్యాలయంలో..



డిండి : తహసీల్దార్ కార్యాలయంలో ..

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో నిర్వహించిన లిటిల్ ఛాంపియన్ క్రికెట్ పోటీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధారంపైనల్‌కు చేరుకొని విజయం సాధించి ట్రోఫీని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం అలవరుడుతుందన్నారు. క్రీడల వల్ల కూడా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కుర్ర కృష్ణకాంత్‌నాయక్, స్వామి, ఉపేందర్, ముంతాజ్‌బేగం, తావుర్యా, అనిత, జ్యోతి, ధనలక్ష్మీ, అశ్విని, స్పందన, రాణి, జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య, మీనా, భవాని, సీమా, నస్రీన్, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ప్రమాద బీమా పాలసీతో కుటుంబానికి భరోసా



బాధిత కుటుంబాలకు బీమా చెక్కులు అందజేస్తున్న ఎస్‌బీఐ అధికారులు

మిర్యాలగూడ అర్బన్ : ఎస్‌బీఐలో ప్రమాద బీమా పాలసీ తీసుకుంటే కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఎస్‌బీఐ నల్లగొండ ఆర్ఎం శివకృష్ణ బాబు అన్నారు. మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన బూర నాగయ్య వ్యక్తి గత ప్రమాద బీమా రూ.2వేలు ఇన్సూరెన్స్ పాలసీ కట్టగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో రూ. ప్రమాద బీమా మొత్తం రూ.40లక్షలు మృతుడి కుటుంబానికి బుధవారం ఎస్‌బీఐ బ్యాంకులో చెక్కును అందజేశారు. అదే విధంగా జాలుబావితండా గ్రామానికి చెందిన జరుపుల లింగు రూ.వేయి పాలసీ తీసుకుని ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మరణించడంతో అతడి కుటుంబానికి రూ.20 లక్షల చెక్కును మిర్యాలగూడ పట్టణంలోని అవంతీపురం బ్రాంచ్ లో అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బ్యాంకులో ఖాతా ఉండి 18ఏళ్ల నుంచి 65ఏళ్ల వరకు ప్రమాద బీమా చేయించుకోవచ్చని, ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రాకేశ్‌కుమార్, క్యాషియర్ నవీన్‌కుమార్, నాగార్జున ఏరియా మేనేజర్‌బుష్ణ, నరహరి, ప్రవంతి, మంగా పాల్గొన్నారు.

మెరుగైన విద్యా బోధనందించాలి

నిడమనూరు : బాలికలకు మెరుగైన విద్యాబోధన అందించాలని జిల్లా విద్యాధికారి బి భిక్షపతి సూచించారు. నిడమనూరు శివారులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా డీఈఓ భిక్షపతి మాట్లాడుతూ డిజిటల్ విద్యాబోధనతోపాటు, ఆన్‌లైన్ క్లాసులతో బాలికలకు మెరుగైన విద్యాబోధన అందించాలని సూచించారు. ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు. విద్యతోపాటు, సహ పాఠ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదనపు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని విద్యార్థినులు కోరారు. మన ఊరు-మన బడి పథకంలో రెండేళ్ల క్రింద రంగులు వేయడానికి కాంట్రాక్టు వచ్చి పనులు పూర్తిచేయలేదు. ఇటీవల విద్యాలయానికి మరమ్మతులకు నిధులు మంజూరు కావడంతో రంగులు వేయడం వాయిదావేయాలని అధికారులు సూచించడంతో తిరిగి కాంట్రాక్టర్ రంగులు తీసుకవెళ్లారని డీఈఓ దృష్టికి తీసువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకన్న, ప్రత్యేకాధికారి ఎస పద్మారాణి, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



కేజీబీవీలో డిజిటల్ క్లాస్‌ను పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

'ఎత్తిపోతల' నిర్వహణ బాధ్యత ప్రభుత్వానిదే

వేములపల్లి : సాగర్ ఎడమకాల్వపై ఉన్న ఎత్తిపోతల పథకాల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని లిఫ్టు రైతుల సంఘాల అధ్యక్షుడు పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సాగర్ ఎడమకాల్వపై గత ఎత్తిపోతల పథకాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. సాగర్ ఎడమకాల్వ ఆధునీకరణలో భాగంగా గతంలో ఎత్తిపోతల మోటార్ పంప్‌సెట్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు మాత్రమే చేసి వదిలేయడంతో అవి తిరిగి మరమ్మతులకు గురయ్యాయని, మరమ్మతులు చేయించాలని పలుమార్లు అధికారులకు విన్నవించనా పట్టించుకోవడం లేదన్నారు. మరమ్మతులకు అంచనాలు వేస్తున్నారే తప్పా నిధులు విడుదల చేయడం లేదన్నారు. ఈఎన్‌సీ ఆఫీసులో పరిశీలిన చేసి నిధులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుందని, తామేమి చేయలేమని రైతులే ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేయించుకోవాలని చెబుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో తామే ఎత్తిపోతల పథకాల నిర్వహణ బాధ్యత తీసుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. సిబ్బందిని సైతం ప్రభుత్వమే నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మగాని ఎల్లయ్య, సోమనబోయిన సైదులు, నాగయ్య, వెంకన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న లిఫ్టు రైతు సంఘాల నాయకులు

తల్లి పాలే బిడ్డకు క్షేమం

త్రిపురారం : తల్లి పాలే బిడ్డకు క్షేమమని అంగన్‌వాడీ ఐసీడీఎస్ సూపర్ వైజర్లు మల్లీశ్వరి, కమలమ్మ అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం దామరచర్ల ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంగన్ వాడీ సెక్టార్‌లో గర్భిణులు, బాలింతలకు తల్లి పాలు, పోషకాహారం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి రోజు తీసుకునే ఆహారంలో పోషక విలువలు ఉండే విదంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, ప్రమీలా, మమత, వసంత, శైలజ, ఏలేశ్వరి, మంగమ్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల పాటు తల్లిపాలే పట్టించాలి

మిర్యాలగూడ టౌన్ : ఆరు నెలల పాటు తల్లిపాలనే పట్టించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, లీలాకుమారీ అన్నారు. బుధవారం పట్టణంలోని సీతారాంపురం అంగన్‌వాడీ కేంద్రం2, బాపూజీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, మిరాజ్ సుల్తానా, ఆయాలు పూర్ణిమ, ఏఎన్ఎం శోభారాణి, ఆశవర్కర్ ప్రవీణ, అమృత, లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, గుత్తా రాణి, శిరసనగండ్ల విజయలక్ష్మి, ఆయాలు అనంత లక్ష్మితో పాటు గర్భిణులు, బాలింతలు తదితరులున్నారు.



త్రిపురారం : అంగన్ వాడీ కేంద్రంలో తల్లి పాలపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు

1.65లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో లక్షా65 వేల మొక్కలను నాటేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ చాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలోని వార్డుల్లోని రోడ్లు, ప్రధాన రహదార్ల వెంట మొక్కలను నాటాలన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి 65 వేల మొక్కలను తీసుకు రానున్నట్లు తెలిపారు. గతంలో మిగిలిన మొక్కలను ఇప్పటికే ప్రజలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మున్సిపాలిటీలో ఆస్తి పన్నులు, నీటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ డీఈఈ వెంకన్న, ఆర్ఓ జ్ఞానేశ్వరీ, టీఎంసీ పాతేపాక బక్కయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణతో పాటు సిబ్బంది తదితరులున్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ శంకర్ నాయక్

చింతపల్లి : గ్రామీణ ప్రాంత ప్రజలకు గ్రామస్థాయి అధికారులు అందుబాటులో ఉండి సమన్వయంతో పనిచేయాలని డీఎల్‌పీఓ శంకర్‌నాయక్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామ స్థాయిలో ఓటర్ జాబితాను వార్డుల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన అధికార యంత్రంగం గ్రామస్థాయిలో ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని కార్యదర్శులకు సూచించారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు లేకుండా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత అన్ని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలని ధర్నా



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

దేవరకొండ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి అన్నారు. బుధవారం ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బకాయిలు చెల్లించి వారి సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూలూరి వెంకట్రాములు, అలమోని మల్లయ్య, ధనలక్ష్మీ, నారయ్య, వెంకటయ్య, సాయిలు, శోభారాణి, తదితరులున్నారు.

ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

చింతపల్లి : ప్రభుత్వం ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లుఅన్నారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నాలకు పిలుపునిచ్చారు. బుధవారం ధర్నాకు వెళ్లకుండా చింతపల్లి మండలంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమస్యలు పరిష్కరించలేని ఎడల ఈనెల 25న నల్గొండ కలెక్టరేట్‌ను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.అరెస్ట్ అయిన వారిలో ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి జావీద్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సాలమ్మ, ఎర్రమళ్ల వెంకటమ్మ, బాజపల్లి వెంకటయ్య, మనెమ్మ ,జుబేదా , సలేహ ,గౌసియా, కౌసల్య, తదిరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ చలో కమిషనర్ కార్యాలయ ముట్టడికి వెళ్తున్న మండల మధ్యాహ్న భోజన కార్మికులను, సీఐటీయూ నాయకులను బుధవారం వాడపల్లి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో పలువురు మధ్యాహ్న భోజన కార్మికులు, సీఐటీయూ నాయకులు ఉన్నారు.



చింతపల్లి : పోలీస్ స్టేషన్‌లో అరెస్టయిన మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు

కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం

త్రిపురారం : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిందని, ప్రజా పాలనతో ప్రజలకు ఒరిగింది ఏమిలేదని బీఆర్ఎస్ త్రిపురారం మండల అడక్ కమిటీ అధ్యక్షుడు పావనగుండ్ల వెంకటాచారి అన్నారు. బుధవారం మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలపై గ్రామస్తులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనుముల శ్రీనివాస్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు, భైరం కృష్ణ, పరిక సైదులు, జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి, శ్రీను, భిక్షం, గోపయ్య పాల్గొన్నారు.

మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తిచేయాలి

నిడమనూరు: మిషన్‌కాకతీయ పథకంలో చేపట్టిన నిడమనూరు చెరువు మినీట్యాంకు బండ్‌పనులు వంఎటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎం నాయకులు నిడమనూరు చెరువును బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి మాట్లాడారు. అనంతరం నిడమనూరుకు చెందిన భవన నిర్మాణ కార్మిక నాయకుడు గోగుల వెంకన్న ఐదో వర్ధంతి సందర్భంగా సీపీఎం నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, సీనియర్ సీపీఎం నాయకుడు కత్తి లింగారెడ్డి, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, రామచంద్రయ్య ఉన్నారు.

డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిలుగా మారి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని, గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ అన్నారు. బుధవారం మండలంలోని తడకమళ్ల గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వాటికి అడ్డుకట్ట పడకపోవడం దారుణమని అన్నారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు అందరూ కలిసి కట్టుగా పోరు సాగిస్తే మాదకద్రవ్యాల మహమ్మారిన తరిమివేయడం సాధ్యమవుతుందని అన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేకపోవడంతోనే యువత పక్కదారులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సైదమ్మ, వెంకటయ్య, జిల్లా నగేష్, పంగ అశోక్, జిల్లోజు శ్రీను, కుమ్మరి సైదులు, గుండా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్

వైభవంగా స్వామివారి కల్యాణం



బౌద్ధమ దేవాలయంలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అడవిదేవులపల్లి : కృష్ణానది ఒడ్డున వెలసిన బౌద్ధమ దేవాలయంలో బుధవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు యడవల్లి రఘురామయ్య శర్మ, అనంత కృష్ణ శర్మల వేదమంత్రోత్సవాల నడుమ కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

'ఈ పాస్' ద్వారానే ఎరువులు విక్రయించాలి

డిండి : ఈ పాస్ ద్వారానే ఎరువులను విక్రయించాలని డీఏఓ శ్రవణ్‌కుమార్ ఫర్టిలైజర్ డీలర్లకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్స్ షాపులు, మండలంలోని తవక్లాపూర్ పీఏసీఎస్ గోదాంను ఆయన అకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, ఎరువులు నిలువలను పరిశీలించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా రశీదు ఇవ్వాలన్నారు. అనంతరం రైతులతో మాట్లాడి నేరుగా వరి విత్తే పద్ధతిలో సాగు చేయాలని వారికి సూచించారు. ఆయన వెంట ఏఓలు రామలింగేశ్వరరావు, రహేనా తదితరులున్నారు.



ఎరువులను పరిశీలిస్తున్న డీఏఓ శ్రవణ్‌కుమార్